




# కుట్టన్ సంతోషం


సిరీన్ కాసీమ్,
బొమ్మలు వేసినవారు
సోనాల్ పాన్సే

కథ ప్రచురించిన 300m థింక్ బుక్ నుంచి

సరదాగా, అర్థవంతంగా పఠనం

ఇవన్నీ ఐఎల్ఆర్ పుస్తకాలు




































FOR OUR BOOKS

www.books.katha.org

"భారతదేశపు భిన్నసంస్కృతుల్లో ఏకత్వానికి ఈ కథల ద్వారా గుర్తింపు."
- ది పయనీర్

బాలల కోసం
కథ పుస్తకం
ISBN 978-93-88284-81-3
9 789388 284813
www.katha.org
₹ xxx



చాలాసేపు నిద్రపోయి,
మధ్యాహ్నం లేచింది కుట్టన్. దాని
తమ్ముళ్ళు పరిగెత్తుకుంటూ
వచ్చారు, అంతా ఆతృతగా
ఉన్నారు.
కచ్చితంగా ఏదో ఆసక్తికరమైన
సంఘటనే జరిగింది. ఆ బుజ్జి
పిల్లులకి అది ఆసక్తికరమైన
సంఘటనే. అవి బాగా చిన్నవి.
కుట్టన్ కాస్త పెద్దది. అది మాత్రం

నేను బాగా పెద్దదాన్ని
అయిపోయాను! అనుకుంటుంది.



అది బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంది, బాగా పెరిగిపోయినట్టు భావిస్తూ శరీరం మొత్తం కదలించింది, ఆ తర్వ్వాత గంభీరంగా, నెమ్మదిగా అడుగులు వేస్తూ తన తమ్ముళ్ళ దగ్గరకు వచ్చింది.


ఆ తర్వాత దాని కళ్ళు పచ్చని ఆకుల మధ్య ముదురు పసుపు రంగులో మెరుస్తున్న దానిపై పడ్డాయి. ఉదయం పడుకునే ముందు చూసినప్పుడు అది అక్కడ లేదు.

ఒక చిన్న పిల్లి కాస్త భయంతో,
"అదేమిటి? మేం
ఇంతకుముందెప్పుడూ అలాంటిది
చూడలేదు!" అని అడిగింది.
కుట్టన్ తెలివిగా నవ్వుతూ, గొంతు
సవరించుకుని, "మ్రోవుర్.

నాకు ఖచ్చితంగా తెలుసు! అదేమి
ప్రశ్న!" అంది.



పోయిన ఏడాది అటువంటిదే అది
చూసింది, అమ్మ పిల్లి దానికి అంతా
వివరించి చెప్పింది. కానీ
మర్చిపోయింది.
ఎంత తెలివి తక్కువ పని!



పోయినసారి, ఆవిడ నేలను తవ్వి, నీళ్లు పోసింది. అక్కడ ఒక వల కూడా అమర్చింది. కుట్టన్ చాలా అల్లరి చేస్తుందని ఆవిడకు తెలుసు.

ఆ తర్వాత ఆకులు వచ్చాయి. భూమి లో నుంచి ఎరుపు రంగులో ఏదో బయటకు వచ్చింది. కుట్టన్ భయపడిపోయింది! కానీ ఆవిడ, వాళ్ళ అమ్మాయి చాలా సంతోషంగా ఉన్నారు.



కుట్టన్ ఆలోచించింది. అప్పుడు అది ఎరుపు రంగులో ఉంది, ఇప్పుడు ఇది పసుపు రంగులో ఉంది. అది, ఇది ఒక్కటే! దాని పేరు నాకు ఎందుకు గుర్తులేదు?

కుట్టన్ ఏదో చెప్పాలని ప్రయత్నించింది, “సరే, మీ ముగ్గురు నేను చెప్పేది వినండి. ఆవిడకు ఈ నేల అంటే ఇష్టం. ప్రతి సంవత్సరం తవ్వుతుంది. ఆ తర్వాత నీళ్ళు పోస్తుంది. మనం అక్కడ తవ్వాలని ప్రయత్నిస్తే, మనల్ని దూరంగా తరిమేస్తుంది.



తర్వాత నేల మీద చిన్న చిన్న గింజలు పోస్తుంది.

కొన్నిసార్లు తెల్లవి.

కొన్నిసార్లు నల్లవి.

ఆ తర్వాత ఏం జరుగుతుంది?"

"ఏమిటి?" అని ఆ చిన్న పిల్లులు అరిచాయి.

"ఈ పచ్చరంగులో ఉండే ఈ చిన్నచిన్నవి నేల లో నుంచి పైకి వస్తాయి. వాటిని ఆకులు అంటారు. నన్ను కుట్టన్ అని పిలిచినట్టుగానే, అది వాటి పేరు" అంటు వివరించింది.
"ఒహ్! మాకు అదంతా తెలుసు కదా" అంటూ ఆ చిన్న పిల్లలు అరిచాయి. "ఆ పసుపు రంగులో ఉన్నది ఏమిటి?
అదేమిటో చెప్పు!" అని అడిగాయి.

కుట్టన్ అయోమయంలో పడింది.
తర్వాత ఏం చెప్పాలో దానికి
అర్థం కాలేదు. అప్పుడు
గుర్తొచ్చింది.



"సంతోషం!" అంది.
"సంతోషమా?" అని చిన్న పిల్లులు అనుమానంగా అడిగాయి.
"అవును. మీకు అర్ధం కాలేదా? అవి గాలికి చాలా చక్కగా ఊగుతున్నాయి, ఆ పచ్చనివి అన్నీ మనల్ని సంతోషపెడుతున్నాయి. అవునా?
ఆకులు రావడం చూడగానే మనుషులు కూడా సంతోషపడుతున్నారు.
తోకలు లేని మనుషులు సంతోషంగా ఉన్నారు, మన పిల్లులు సంతోషంగా ఉన్నాయి, ఆ ఆకులు కూడా సంతోషంగా ఉన్నాయి.

అవి మనకు కొద్దిగా సంతోషాన్ని పంచుతున్నాయి.




ఇది పసుపు సంతోషం. పోయిన ఏడాది నేను ఎరుపు సంతోషాన్ని చూశాను. అవి ఎంత అందంగా ఉన్నాయో కదా?

ఇప్పుడు ఆ చిన్న పిల్లులకు అర్ధమైంది. “ఒహ్, చూడు!” అంటూ “తేనెటీగలు, సీతాకోకచిలుకలు కూడా వాటిని ఇష్టపడుతున్నాయి” అని పొంగిపోయాయి.

“అవును,” “అందరూ వాటిని ఇష్టపడతారు!” అంది కుట్టన్.





"ఏమి ఇష్టపడతారు?" కుట్టన్ వెనుక నుంచి పిల్లి మాటలు వినిపించాయి. అది అమ్మ పిల్లి.
"సంతోషం," అని ఆ ఒక చిన్న పిల్లి అరిచింది.
"ఏమిటి? ఓహ్, ఆ పువ్వా!" అంటూ అమ్మ పిల్లి నవ్వింది.

కుట్టన్ కి తాను మాయమైపోతే బాగుంటుందనిపించింది! బాగా సిగ్గుపడిపోయింది. అది పువ్వు! నేను అది ఎలా మరిచిపోయాను?

రెండు చిన్న పిల్లులు కుట్టన్ వైపు చూస్తూ నడుచుకుంటూ వెళ్లిపోయాయి. కానీ మూడో పిల్లి అక్కడ నిలబడి, "బాధపడకు. నువ్వు చెప్పింది నాకు బాగా నచ్చింది. సంతోషం అన్నది మంచి పేరు అనిపిస్తోంది. నువ్వు చెప్పింది నిజమే కావచ్చు" అన్నది. కుట్టన్ కి వెంటనే కాస్త హాయిగా అనిపించింది.

బహుశా కొన్నిసార్లు అందరు చెప్పేది సరైనదే కావచ్చు. కొన్నిసార్లు బహుశా అందరు చెప్పేది తప్పు కావచ్చు. తనకు తెలిసినంత వరకు పువ్వులు సంతోషాన్ని కలిగిస్తాయి.



అంటే, కుట్టన్ తనకు తానుగా సంతోషంగా
ఉంది, దాని తమ్ముళ్ళతో, సంతోషకరమైన
పువ్వులతోనూ బాగానే ఉంది.  అది అక్కడ
నుంచి వెళ్లిపోయింది. అది చాలా సంతోషంగా,
మళ్లీ తాను చిన్నపిల్లనైపోయాను అనుకుంది.



సిరీన్ కాసీమ్ ఒక సుందర ప్రాంతం నుంచి మరొక చోటుకి ప్రయాణిస్తూ ఉంటారు. ప్రస్తుతం లండన్ లోని స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ లో సౌత్ ఏషియన్ స్టడీస్ లో ఎంఏ చేస్తున్నారు. ప్రపంచాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఆమె రచనలు చేస్తున్నారు.

సోనాల్ పాన్సే ఫ్రీలాన్స్ చిత్రకారిణి, రచయిత్రి. మహారాష్ట్రలోని నాసిక్ కు చెందినవారు. వాస్తవికత, ఊహాజనిత, సంక్షిప్తతతో కూడిన కళాత్మక పనితీరుతో రకరకాల మీడియాలో పనిచేశారు. ఆమె చిత్రాలు, రచనలు భారత్, ఆస్ట్రేలియా, యునైటెడ్ స్టేట్స్ లో ప్రచురితం అయ్యాయి. ఆమె తన చిత్రాలను లండన్, ముంబైలలో ప్రదర్శనకు పెట్టారు. ప్రస్తుతం ఒక నవల రాస్తున్నారు.

KATHA

"కథ అనేది లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ (www.katha.org). ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్నీ నేర్పించడానికి 1988 నుంచి నిరంతరాయంగా పనిచేస్తోంది. మా 30 ఏళ్ల అనుభవంలో పేదరికంలో ఉన్న పిల్లలకు విద్యను అందించాం, వారి కోసం పుస్తకాల్ని ప్రచురించాం."

''భారత కీర్తి కిరీటంలో ఒక విద్యారత్నం.'' – నయోయాకీ షినోహరా, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, ఐఎంఎఫ్"

''ప్రపంచవ్యాప్తంగా కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న పట్టణాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు చేపట్టాలనుకునే వాళ్లకు కథ ఒక ప్రామాణికమైన ఉదాహరణ." -చార్లెస్ లాండ్రీ, ది ఆర్ట్ ఆఫ్ సిటీ మేకింగ్

''పిల్లల విషయంలో నిజంగానే మంచి దృక్పథంతో కథ పనిచేస్తోంది. అందుకే అది... పిల్లల కోసం అందమైన బొమ్మల పుస్తకాలు తయారు చేస్తోంది." – టైమ్ ఔట్

పిల్లలే సమాజంలో మార్పు తీసుకొస్తారు, అది స్థిరమైంది, నిజమైంది, పిల్లలు తమ పుస్తకాల్లో ఉన్నది ఉన్నట్టు చేస్తారు అన్న ఆలోచనే కథ పనిచేసే తీరును నడిపిస్తోంది" – పేపర్ టైగర్స్

ఈ ఎడిషన్ మొదటగా 2021లో ప్రచురించబడింది.
కాపీరైట్ కథ © 2021, 2021
పాఠ్యాంశం కాపీరైట్ © సునైనా అలీ
చిత్రాల కాపీ రైట్ © కథ
"ఎ3, సర్వోదయ ఎన్ క్లేవ్, శ్రీ అరబిందో మార్గ్, న్యూ ఢిల్లీ 110017"
ఫోన్: 91-11 4141 6600 . 4141 6610
ఈమెయిల్: editors@katha.org, వెబ్ సైట్: www.katha.org
ISBN 978-93-82454-65-6

మా లక్ష్యం: ప్రతి చిన్నారి బాగా చదువుకోవాలి, అది సరదాగా సాగాలి!

లాభాపేక్ష లేని సంస్థగా 1988లో కథ ప్రారంభమైంది. ఇది ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్ని నేర్పించడానికి నిరంతరాయంగా పనిచేస్తోంది. పుస్తకాలు చదివేటప్పుడు చిన్నారులు, పెద్దవాళ్ళు పొందే ఆనందాన్ని మరింత పెంచేందుకే అంకితమైంది. పేదరికంలో ఉన్న 1,00,000పైగా చిన్నారులతో కలిసి పనిచేస్తోంది. నాణ్యమైన పుస్తకాలను అందిస్తూ, మధ్యమధ్యలో సూచనలు చేస్తూ వాళ్ళు చదవే స్థాయి మంచి ప్రమాణాలు అందుకునేలా చేస్తున్నారు.

సర్వ హక్కులు మావే. ప్రచురణకర్తల రాతపూర్వక అనుమతి లేకుండా ఈ పుస్తకంలో ఏ భాగాన్ని తిరిగి ప్రచురించకూడదు లేదా ఏ రూపంలోనైనా ఉపయోగంచకూడదు.

ఈ పుస్తకాల అమ్మకం ద్వారా వచ్చే మొత్తంలో 10 శాతం పేద పిల్లల చదువు కోసం కేటాయించి, వాళ్ళ జీవితాలను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాం.

